PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 07-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 213 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



# శత్రు భూభాగం నుంచి పైలట్‌ను రక్షించడం..

## అంత సులువు కాదు!

'లీవ్ నో మ్యాన్ బిహైండ్'..! ప్రపంచవ్యాప్తంగా ప్రొఫెషనల్ సైన్యాలు పాటించే సూత్రమిది. యుద్ధరంగంలో గాయపడి, నిస్సహాయుడిగా ఉన్న సహచర సైనికుడిని వదిలేయకూడదన్నది దీని సారాంశం. అతడిని రక్షించడానికి అన్ని ప్రయత్నాలూ చేయాలి. శత్రు గగనతలంలోకి చొచ్చుకెళ్లి, దాడులు చేసే యుద్ధవిమాన పైలట్లకు ప్రమాదం ఎక్కువ! తమ ఫైటర్ జెట్‌లో సాంకేతిక లోపం వల్ల కానీ ప్రత్యర్థి క్షిపణి దాడి వల్ల కానీ వారు శత్రు భూభాగంలో దిగాల్సి ఉంటుంది. వీరిని రక్షించి, వెనక్కి తీసుకురావడం చాలా సంక్లిష్టం. ఇరాన్ భూభాగంలో ఇదేరీతిలో చిక్కుకుపోయిన తమ పైలట్‌ను కాపాడటానికి అమెరికా సర్వశక్తులొడ్డుతోంది. శత్రు భూభాగంలో చిక్కుకుపోయిన పైలట్‌ను రక్షించడానికి అమెరికా మిలటరీ.. కంబాట్ సెర్చ్ అండ్ రెస్క్యూ(సీఎస్ఏఆర్) అనే ప్రత్యేక వ్యవస్థను ఉపయోగిస్తుంది. ఇందులో అత్యంత సమన్వయంతో కూడిన భూతల, గగనతల యంత్రాంగాలు ఉంటాయి. పైలట్లను రక్షించడానికి అమెరికా రక్షణశాఖ ఐదు దశలను పాటిస్తోంది.



## అమరావతిపై కడుపు మంటతోనే జగన్ కొత్త నాటకం



● మావిగన్ నాటకం: జగన్ గతంలో ఆడిన 'మూడు రాజధానుల' ఆట ముగిసిందని, ఇప్పుడు 'మావిగన్' పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు.

2లో..

## రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?: మంత్రి పార్థసారథి



2లో..

# క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం




● స్పోర్ట్స్ యూనివర్సిటీ: అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతామని సీఎం ప్రకటించారు.

● దక్షిణ కొరియా పర్యటన: క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనం చేయడానికి తాము దక్షిణ కొరియాలో పర్యటించామని, అక్కడి మౌలిక సదుపాయాలను ఇక్కడ కూడా అమలు చేస్తామని తెలిపారు.



హైదరాబాద్: జాతీయ స్థాయిలో పోలీసులకు పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని చెప్పారు. పోలీసు స్పైగా బీఎన్ మల్లిక్ దేశానికి గొప్ప సేవలు అందించారని తెలిపారు. "ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నాం. దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవు. సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించాం. పేజి 2లో ▶

# నాదర్‌గుల్ భూములు..

## రేవంత్ అధికారంలోకి వచ్చాకే కబ్జాలు: హరీశ్‌రావు

● భారీ కుంభకోణం: నాదర్‌గుల్ భూముల స్కామ్ విలువ సుమారు ?7,000 కోట్లు ఉంటుందని హరీశ్‌రావు అంచనా వేశారు.

● దళితుల భూముల కబ్జా: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళితుల భూములను గద్దల్లా తన్నుకుపోతున్నారని, ఇందులో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు.

హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దళితుల భూములను గద్దల్లా తన్నుకుపోతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా నాదర్‌గుల్ భూముల స్కామ్‌లో ప్రభుత్వ పెద్దలు భాగస్వాములుగా ఉన్నారని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం విలువ సుమారు రూ.7 వేల కోట్లు ఉంటుందని చెప్పారు. పేజి 2లో ▶



## పెన్నానదిలో స్నానానికి దిగి ఒకరి మృతి..



కడప: వైఎస్సార్ కడప జిల్లా వల్లూరు మండలం పుష్పగిరి వద్ద పెన్నా నదిలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. దీంతో పోలీసులు వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. ఒకరి మృతదేహం లభ్యమైంది. మరో ఇద్దరి ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ముగ్గురు యువకులను కడపకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# నకిలీ బాబా- శిందే మధ్య ఫోన్ కాల్స్..

## సీడీఆర్ లీక్‌పై వివాదం



తాంత్రిక పూజల పేరుతో పలువురు మహిళలపై అత్యాచారాలు జరిపిన కేసు లో నాసిక్ నకిలీ బాబా అశోక్ ఖరాత్ అరెస్టైన విషయం తెలిసిందే. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే తో ఆయన పలుమార్లు ఫోన్‌లో మాట్లాడిన సీడీఆర్ రికార్డులు ఇటీవల బయటకు రావడంతో మహారాష్ట్ర రాజకీయాల్లో గందరగోళం నెలకొంది. గుర్తు తెలియని వాట్సప్ నెంబర్ నుంచి ఈ రికార్డింగ్స్ షేర్ చేసినట్లు సామాజిక కార్యకర్త అంజలీ దమానియా శుక్రవారం వెల్లడించడంతో ఈ విషయం బయటకు వచ్చింది.

## క్షమాపణలు చెప్పినా.. ఆయన్ను వదిలిపెట్టం: రాహుల్ గాంధీ



● అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు.

## బీఆర్ఎస్ లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

### పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల



# సంపాదకీయం

## మావిగన్.. మారీచ!

'ఊరందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెది మరో దారి' అని అంటారు. అమరావతిని మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని రాజకీయ పార్టీలూ ఏకాభిప్రాయంతో ఆమోదించగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రతిపక్ష పార్టీ వైసీపీ మాత్రం వ్యతిరేకించడం ఈ సామెతను గుర్తుచేస్తున్నది. రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత మా రాజధాని ఇది అని అధికారికంగా చెప్పుకోవలసి రావడమే దౌర్భాగ్యం అనుకుంటే సదరు బిల్లును కూడా వ్యతిరేకించడాన్ని ఏమనుకోవాలి? పిచ్చికి మందు ఉంటుంది గానీ అసూయ, ద్వేషాలకు మందు ఉండదు. రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందుతున్న సమయంలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తే రాజధానిని మారుస్తానని ప్రకటించడంతో పాటు మచిలీపట్నం --విజయవాడ--గుంటూరును కలిపి 'మావిగన్' పేరిట రాజధానిని ఏర్పాటు చేసుకోవచ్చునని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో రాష్ట్ర ప్రజలే కాకుండా వైసీపీ నాయకులు కూడా నిర్ఘాంతపోయారు. అమరావతి అనే పేరు ఉచ్చరించడానికి కూడా జగన్‌రెడ్డి ఎందుకు ఇష్టపడటం లేదో తెలియదు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు అవసరమని, అంత డబ్బును ఒకేచోట ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని ఆయన పాత పాటనే అందుకున్నారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించడం లేదు. రైతులు ఉదారంగా ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతోనే మౌలిక సదుపాయాలు, నిర్మాణాలు చేపడుతున్నారు. అమరావతి అనేది సెల్ఫ్ సస్టైయినబుల్ ప్రాజెక్టు అని తెలిసి కూడా గతంలో చేసిన దుష్ప్రచారాన్ని జగన్‌రెడ్డి మళ్లీ మొదలుపెట్టారు. ఇలాంటి అసంబద్ధ ఆలోచనలు, నిర్ణయాలు, చర్యల వల్ల గత ఎన్నికల్లో చావుదెబ్బ తిన్నప్పటికీ తమ నాయకుడి వైఖరిలో మార్పు రాకపోవడాన్ని వైసీపీకి, జగన్‌కు మద్దతుగా నిలుస్తున్న బుద్ధిజీవులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. గతంలో జరిగిందేదో జరిగిపోయింది, ఇకనైనా రాజధాని గురించి మాట్లాడకపోవడం మంచిది అని పలువురు సలహాలు కూడా ఇస్తున్నారు. అయినా ఇవేవీ పట్టని జగన్‌రెడ్డి ఇప్పుడు మూడు రాజధానులను పక్కనపెట్టి 'మావిగన్' అనే కొత్త పేరును తెరపైకి తెచ్చారు. ఈ పేరు చెబుతున్నప్పుడు ఆయన స్వరంలో అంతులేని వెటకారం ధ్వనించింది. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి వైఖరి వెల్లడి అయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అదృష్టవంతుడు అని మరోమారు రుజువైంది. జగన్‌రెడ్డి వంటి వ్యక్తి రాజకీయ ప్రత్యర్థిగా ఉండటాన్ని మించిన అదృష్టం ఏముంటుంది? 2024 ఎన్నికల్లో చంద్రబాబు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రావడానికి కారణం ఏమిటి? తెలుగుదేశం--జనసేన--బీజేపీ ఒక కూటమిగా ఏర్పడటమా? లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రా? చంద్రబాబు జైలుకు వెళ్లడమా? లేక చంద్రబాబు రాజకీయ వ్యూహాలా?

ఇవేవీ కావు-- అప్పుడు ముఖ్యమంత్రిగా ఉండిన జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ముఖ్యమంత్రి ఎలా వ్యవహరించకూడదో అలా వ్యవహరిస్తూ అరాచకాలను పెంచి పోషించడం ద్వారా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. 2019కి పూర్వం జగన్‌రెడ్డి ఎలాంటి వారో, ఆయన నైజం ఎటువంటిదో ప్రజలకు తెలియదు. దివంగత రాజశేఖరరెడ్డి కుమారుడిగా ఆయనను అభిమానించారు. జగన్‌రెడ్డిలో రాజశేఖరరెడ్డిని చూసుకున్నారు. ఈ కారణంగానే 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్‌రెడ్డికి కట్టబెట్టారు. ఇక అప్పటి నుంచి జగన్‌రెడ్డి నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధపడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు తత్వం బోధపడింది. ఫలితమే బంపర్ మెజారిటీతో కూటమి అధికారంలోకి వచ్చింది. సరే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు ఆత్మపరిశీలనకు ఉపక్రమిస్తాయి. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకుంటాయి. సదరు పొరపాటు మళ్లీ జరగబోదని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తాయి. జగన్‌రెడ్డి ఈ ప్రాథమిక సూత్రాన్ని కూడా పట్టించుకోవడం లేదు. రాజకీయాల్లో అయినా, మరెందులో అయినా వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ఎదగడానికి ప్రయత్నించడం సహజం. అయితే తాను అనుకున్నదే నిజమని నమ్మే జగన్‌రెడ్డి మరో అభిప్రాయం వినడానికే ఇష్టపడరు. ఈ క్రమంలో హైహై నాయకా అనే భజనపరులే ఆయన చుట్టూ ఏర్పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత ఆయన దృష్టికి వెళ్లకుండా పరదాలు కప్పారు. 2019 ఎన్నికలతో పోలిస్తే ప్రజల్లో జగన్‌కు మద్దతు పెరిగిందని నమ్మబలికారు. 2019లో దాదాపు యాభై శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ బలం 55 శాతం దాటిందని తాము భ్రమించడమే కాకుండా జగన్‌రెడ్డిలోనూ భ్రమలు కల్పించారు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని కాకి లెక్కలు వేసుకున్నారు. ఈ భజన బృందం మాటలు నమ్మిన జగన్‌రెడ్డి 'వై నాట్ 175' అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత డామిట్ కథ అడ్డం తిరిగింది అని తెలిసి కూడా నెపాన్ని ఈవీఎంలపై తోసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, మూడేళ్లు కళ్లు మూసుకుంటే జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని చిడతలు కొట్టడం మొదలెట్టారు. జగన్ పర్యటనల సందర్భంగా కృత్రిమ హడావిడికి రూపకల్పన చేస్తున్నారు. ఎన్నికల్లో తమను ప్రజలు ఎందుకు తిరస్కరించారో తెలుసుకొనే ప్రయత్నం చేయకపోగా తాము మళ్లీ అధికారంలోకి వస్తే తమ పాలన మరింత భయానకంగా ఉంటుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మొదలెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. రప్పా రప్పా అంటూ కత్తులు, గొడ్డళ్లు చేపట్టి స్వైరవిహారం చేస్తున్నారు. ఈ చర్యలేవీ 2029లో అధికారంలోకి రావడానికి ఉపయోగపడవని తెలుసుకొనే ప్రయత్నం చేయడంలేదు. తద్వారా 2029లో కూడా మళ్లీ ప్రతిపక్షంలోనే కొనసాగడానికి దారులు వేసుకుంటున్నారు. జగన్‌రెడ్డి పందిని చూపి నంది అంటే అదే నిజమని, నందిని చూపి పంది అంటే కూడా అది నిజమని నమ్మేవాళ్లు వైసీపీలో పుష్కలంగా ఉన్నారు. ఆ పార్టీలో సొంత బుర్ర వాడుతున్న వాళ్ల సంఖ్య తగ్గిపోతోంది. వైసీపీ నాయకులకు తోడుగా పేటీఎం బ్యాచ్ ఉండనే ఉంది. జగన్‌రెడ్డి తాడేపల్లిలో ప్యాలెస్ కట్టుకుంటే అదే రాజధాని అని ప్రచారం చేశారు. ఛ ఛ అదేమీ కాదు.. మూడు రాజధానులు అంటే ఎగిరి గంతేశారు. ఇప్పుడు అది కూడా కాదు 'మావిగన్' అంటే ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. మెడకాయ మీద తలకాయ-- ఆ తలకాయలో ఇంత గుజ్జు ఉన్న ఎవరైనా 'మావిగన్' అని జగన్‌రెడ్డి నోటివెంట వెలువడిన వికారాన్ని ఏవగించుకుంటారు. ఈ 'మావిగన్' ప్రతిపాదన తర్వాత ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడనంతగా జగన్‌రెడ్డిపై ట్రోలింగ్ జరగడాన్ని చూస్తున్నాం. జగన్ అండ్ కోను పిచ్చివాళ్ల సమూహంగా సోషల్ మీడియాలో చిత్రిస్తూ ట్రోలింగ్ జరిగింది. జగన్‌రెడ్డి రోత మీడియా సంగతి చెప్పే పనేలేదు. అందరి నోటా 'మావిగన్' మాటే అంటూ ఆత్మవంచనకు పాల్పడ్డారు. ఈ ఆలోచనే మేలు అని మేధావులు, ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారని నమ్మబలికించే ప్రయత్నం చేస్తున్నారు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. పార్టీ అధినేతలు నోరు జారినా, ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనలు వారి నోటి వెంట వెలువడినా అదెలా సాధ్యమని వారించిన నాయకులను, సలహాదారులను ఎందరినో చూశాం. ఒక్క జగన్‌రెడ్డి విషయంలోనే ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. తనతో విభేదించే వారిని జగన్‌రెడ్డి ఇష్టపడరేమో తెలియదు. లేదా సొంత బుర్రతో ఆలోచించడాన్ని ఆ పార్టీ నేతలు మరచిపోయారేమో తెలియదు. బుద్ధి, జ్ఞానం ఏ మాత్రం ఉన్నా రాజధాని విషయంలో తలదూర్చడం ఎందుకు అని సలహా

# నకిలీ బాబా- శిందే మధ్య ఫోన్ కాల్స్..

మొదటిపేజీ తరువాయి
ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందిస్తూ..అశోక్ ఖరాత్ కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆడియోలు బయటకు ఎలా లీక్ అయ్యాయనే విషయంపై ఈడీ (జఅ)తో దర్యాప్తు జరిపిస్తామన్నారు. ఒకరి కాల్ డేటా రికార్డులను పొందే హక్కు మరొకరికి ఉండదని అన్నారు. ఈ డేటా ఎలా, ఎవరి ద్వారా లీక్ అయ్యిందో తెలుసుకుంటామన్నారు. అశోక్ ఖరాత్ అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఇప్పటికే తమ దృష్టికి వచ్చిందన్నారు. మరో వైపు ఉప ముఖ్యమంత్రి శిందేపై చేస్తున్న తప్పుడు ప్రచారాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రతిపక్ష ఎన్సీపీ (ఎస్పీ) డిమాండ్ చేసింది.

## క్షమాపణలు చెప్పినా.. ఆయన్ను వదిలిపెట్టం: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి
అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ క్షమాపణలు కోరినా.. ఆయన్ను వదిలిపెట్టబోమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ పాల్గొని ప్రసంగించారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా అభివర్ణించారు.

"అస్సాంకు చెందిన దివంగత గాయకుడు జుబిన్ గార్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు. మా పార్టీ భావజాలం కూడా అలాంటిదే. ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే మా సిద్ధాంతం. మేం అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో నిందితులను 100 రోజుల్లోగా శిక్షిస్తాం" అని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక వర్గాలకు ఎస్టీ హోదా ఇస్తామని, తేయాకు కూలీలకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హిమంత నేతృత్వంలోని భాజపా సర్కారు ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని దిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని భాజపా ఏటీఎంలా మార్చేశారని విమర్శించారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని, అప్పుడు హిమంత క్షమాపణలు కోరినా.. ఆయనపై చర్యలు తప్పవని చెప్పారు.

# క్రీడల్లో తెలంగాణను

## దేశానికే ఆదర్శంగా నిలుపుతాం


తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నాం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేశాం. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించాం. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలం ఇచ్చి సత్కరించాం.. డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ పెరిగింది. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో ముందున్నారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# బీఆర్ఎస్ లోకి వెళ్లే ప్రసక్తే లేదు..

మొదటిపేజీ తరువాయి
శామీర్‌పేట: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు.

నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.

## ఫేస్‌బుక్ పరిచయం.. రూ.2.36 కోట్ల మోసం



హైదరాబాద్: ఫేస్‌బుక్‌లో మహిళ పేరుతో పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి ఓ వ్యక్తి రూ.2.36 కోట్లు పోగొట్టుకున్నాడు. 'ఫేస్‌బుక్ స్టోర్'లో కొనుగోలు, అమ్మకాలతో లాభాలు వస్తాయన్న బూటకపు మాటలతో మూడున్నర నెలల వ్యవధిలో ఈ డబ్బు బదిలీ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రాంతంలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీరభద్రరావుకు గతేడాది ఆగస్టులో ఫేస్‌బుక్‌లో ఒక ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. కోరా పేరుతో పరిచయం చేసుకున్న మహిళ.. తనది సింగపూర్ అని.. ప్రస్తుతం ముంబయిలో పనిచేస్తున్నట్లు చెప్పేది. ఇద్దరి మధ్య కొన్నిరోజులు చాటింగ్ జరిగాక ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. ప్రస్తుతం తన తల్లి.. సవతి తండ్రితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నట్లు కోరా చెప్పేది. తనకు జర్మనీ సహా దేశవిదేశాల్లో స్నేహితులున్నారంటూ ఫేస్‌బుక్ గ్రూపులో వీరభద్రరావును యాడ్ చేసింది.తమ స్నేహితులంతా ఫేస్‌బుక్ స్టోర్‌లో పెట్టుబడులు పెడుతూ భారీగా లాభాలు సంపాదించారని.. డబ్బుంటే ట్రేడింగ్ చేయాలని సలహానిచ్చింది. తొలుత నిరాకరించిన వీరభద్రరావు.. ఆ తర్వాత అంగీకరించడంతో కోరా ఫేస్‌బుక్ స్టోర్ పేరుతో ఒక లింకు పంపింది. అది ఓపెన్ కాకపోవడంతో ఏపీకే ఫైల్‌ను పంపింది. దీన్ని డౌన్‌లోడ్ చేయగానే అచ్చం ఫేస్‌బుక్ తరహా యాప్ వీరభద్రరావు ఫోన్‌లో ప్రత్యక్షమైంది. అందులోని స్టోర్‌లో వస్తువులు కొంటూ విక్రయిస్తూ లాభాలు గడించాలని చెప్పింది. సలహాల కోసం జర్మనీ స్నేహితురాలు బెల్లాతో మాట్లాడాలని ఆమె ఫోన్‌నంబర్ ఇచ్చింది. బెల్లా చెప్పినట్లు చేస్తూ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. సెప్టెంబరు 1 నుంచి డిసెంబరు 12 మధ్య క్రిప్టో వ్యాలెట్ ద్వారా మొత్తం రూ.2.36 కోట్లు పంపించాడు. ఈ యాప్‌లో లాభాలు వచ్చినట్లు చూపించినా డబ్బు విత్‌డ్రా అవకాశం ఇవ్వలేదు. కొన్ని నెలలపాటు పదేపదే అడిగినా లాభం, అసలు రెండూ ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన వీరభద్రరావు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

# నీటి సంరక్షణకు

## 100 రోజుల యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు




అమరావతి: నీటి సంరక్షణ - జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టనుంది. సోమవారం తాడిపత్రి నియోజకవర్గం యాడికిలో జరిగే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.

నీటి పారుదల, అటవీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సమన్వయంతో 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు పనుల గుర్తింపు కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టాలని ఆదేశించారు. జులై 10 నుంచి 14 వరకు.. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సూచించారు. సాగునీటి సంఘాలే కేంద్రీకృతంగా ఈ కార్యక్రమాలు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలు అప్పగించారు.

వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఫీడర్ ఛానెళ్లను క్లియర్ చేయడం సహా.. పూడికతీత పనులు చేపట్టాలన్నారు. గుర్రపు డెక్క తొలగించాలని.. చెరువులు, కాల్వలను క్లియర్ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన మేరకు చెక్ డ్యామ్‌లను రిపేర్లు చేయాలని.. కొత్త స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి సంఘాలు వాటర్ బడ్జెట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రజాచైతన్యం, ప్రజల భాగస్వామ్యంతో 100 రోజుల ఉద్యమాన్ని సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా?:

మొదటిపేజీ తరువాయి
అమరావతి: రాజధానిపై ఏం మాట్లాడుతున్నారో వైకాపా అధినేత జగన్‌కు కనీసం అర్థమవుతుందా? అని మంత్రి కొలుసు పార్థసారథి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అపార నమ్మకం ఉందన్నారు. ఆ నమ్మకంతోనే రైతులు రాజధానికి స్వచ్ఛందంగా భూమిలిచ్చారని పేర్కొన్నారు.

"రాజధానికి భూములిచ్చిన రైతులను అవమానిస్తారా..?. రాబోయే రోజుల్లో వైకాపాకు ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తాన్ని అమరావతికి ఖర్చు పెడుతున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

# అమరావతిపై కడుపు

## మంటతోనే జగన్ కొత్త నాటకం

మొదటిపేజీ తరువాయి
**గత వైకాపా ప్రభుత్వం సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నించిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు మళ్ళీ రాజధానిపై మాట్లాడటం విడ్డూరమన్నారు.**

**సీఆర్‌డీఏ మ్యాప్‌ను గమనిస్తే చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధి విజన్ ఏంటో అర్థమవుతుందని, అమరావతిపై ఉన్న అసూయతోనే జగన్ ఇలాంటి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.**

అమరావతి: అమరావతితో పాటు సీఆర్‌డీఏ పరిధి మొత్తం అభివృద్ధి జరుగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. జగన్ 3 ముక్కలాట నాటకం అయిపోయిందని.. మావిగన్ మొదలైందని ఎద్దేవా చేశారు. స్పష్టంగా జీవో ఇచ్చినా.. సరిగా చూడకుండా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేశారా.. లేదా? అని నిలదీశారు.

వైకాపా హయాంలో ఏపీసీఆర్‌డీఏ అక్కర్లేదని జగన్ బిల్లు ఎందుకు పెట్టారన్నారు. "జగన్ ఎన్ని నాటకాలాడినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అమరావతిపై ఉన్న కడుపు మంటతోనే కొత్త నాటకం ఆడుతున్నారు. కొత్త పేర్లు తీసుకొచ్చిన జగన్‌ను చూసి.. ప్రజలు నవ్వుకుంటున్నారు. సీఆర్‌డీఏ మ్యాప్ చూస్తే చంద్రబాబు విజన్ ఏంటో అర్థమవుతుంది" అని పట్టాభి అన్నారు.

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు: ప్రత్తిపాటి

అవినీతి, దోపిడీ జగన్‌కు రెండు కళ్లు అని తెదేపా నేత ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ముఠా తీరు మారలేదని విమర్శించారు. రాజధానిపై జగన్ చిమ్మే ప్రతి విషపు బొట్టు.. ఆయన పతనానికే అన్నారు. అమరావతిని బలపరిస్తేనే ప్రజల్లో ఉంటారని వైకాపా గ్రహించాలన్నారు.

# నాదర్‌గుల్ భూములు.. రేవంత్

## అధికారంలోకి వచ్చాకే కబ్జాలు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
"వైఎస్ డిక్లేర్ చేసిన ప్రభుత్వ భూములను కేసీఆర్ కాపాడితే.. రేవంత్‌రెడ్డి భక్షిస్తున్నారు. ఈ వివాదాస్పద భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. మా ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టు కూడా సమర్థించింది. ప్రస్తుతం భూభారతిలోనూ ప్రభుత్వ భూములుగానే చూపిస్తోంది. వీటిని కేసీఆర్ హయాంలో ఎవరూ కబ్జా చేయలేదు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే కబ్జాలు మొదలయ్యాయి.

నాదర్‌గుల్ భూములను కాపాడేందుకు హైడ్రా ఎందుకు రావట్లేదు? లింగమయ్య గుట్ట సహా దాదాపు 100 ఎకరాల్లో గుట్టలు ఉన్నాయి. 12 ఎకరాలు ఉన్న లింగమయ్య గుట్ట తప్ప మిగతా అన్నీ కాజేశారు. ఈ కుంభకోణంలో సీఎం రేవంత్‌రెడ్డి వాటా ఎంత? పొంగులేటి కుటుంబంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో వ్యాఖ్యలకు సీఎం కట్టుబడి ఉంటే చర్యలు తీసుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సెస్ సంస్థను బిఆర్ఎస్ పార్టీ ఒక ఏటీఎం ల వాడుకున్నారు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు గత పక్షం రోజులుగా బిఆర్ఎస్ సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థను నాడు టిఆర్ఎస్ లో ఉన్నటువంటి పాలకులు ఏవిధంగా వినియోగదారులను రైతులను నట్టేట ముంచి వేల వందల కోట్ల రూపాయల అవినీతి చేసి ఒక సెస్ సంస్థను తమ ఏటీఎం కార్డు లాగ వాడుకున్నటువంటి విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కేటీఆర్ నిజంగా దీనిలో అవినీతి ఉందని 2016వ సంవత్సరంలో శ్రీ రంగారావు కమిటీని వేసింది వాస్తవం కాదా అందులో అవినీతి బట్టబయలైంది వాస్తవం కాదా ఘాటుగా అన్నారు, అనాడు స్వయంగా కేటీఆర్ గారే ఈ సహకార విద్యుత్ సంస్థలు రద్దుచేసి కచ్చితంగా దీన్ని ఎంపీడీసీఎల్ కలపాల్సిన అవసరం ఉందని చెప్పింది వాస్తవం కాదా కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక ధోరణి ప్రతిపక్షంలో వచ్చిన తర్వాత



మరొక ధోరణి అవలంభిస్తున్నారు ఆనాడు మీరే ఇ సంస్థ అవినీతి జరిగాయని తెలుసుకొని ప్రభుత్వం లొ విద్యుత్ సంస్థను కలపాలని అన్నారు,ఈరోజు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సెస్ ను కాపాడుకోవాలని ఒక సిరిసిల్లలో ఉన్నటువంటి అందరిని రెచ్చగొట్టే విధంగా మాటలు మాట్లాడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు గతంలో ఐదు సంవత్సరాలలో చైర్మన్ గా చిక్కాల రామారావు ఏ విధంగా ఈ సంస్థను అధోగతి పాలు చేస్తే ఇవాళ సంస్థ నష్టాల్లో ఉన్నటువంటి మాట వాస్తవం కాదా అని అన్నారు ఈరోజు ప్రభుత్వం ఎంటీపీసీఎల్ లో కల్పిన తరువాత కేవలం గడిచినటువంటి నాలుగు రోజులలో 200 కనెక్షన్ ఇచ్చినటువంటి మాట వాస్తవమని ఒకసారి గ్రహించాల న్నారు అదేవిధంగా నాడు రాజశేఖర్ రెడ్డి నాటి నుంచి నేటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ధీమా వ్యక్తంచేశారు మెరుగైన విద్యుత్ సరఫరా ను ప్రజలకు అందించ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు , ప్రతిపక్ష పార్టీల నేతలు చవక బారు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు మీరు చేసినటువంటి అవినీతి బట్టబయలు అవుతుంది ఈరోజు ప్రజలు అన్నీ గమనిస్తూ ఉన్నారని మీరు చేసిన అవినీతి కూడా ఈరోజు పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న నిజాలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారు ఇప్పుడు బిఆర్ యస్ పార్టీ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్లుందని ఘాటుగా వ్యాఖ్యానించారు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉన్నటువంటి విద్యుత్ వినియేగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని మీరు మా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే కచ్చితంగా తిరగబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్ ఎయంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపెల్లి,బిసి సెల్ మండల నాయకులు గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, యస్సి సెల్ మండల నాయకులు పంతం సురేష్, పార్టీ సీనియర్ నాయకులు పెద్దవేని మల్లయ్య ,ఆశయగారి చందూ గౌడ్,నల్ల రాజ్ కుమార్ తదీతరులు పాల్గొన్నారు

# రామచంద్ర పూర్ కాలనీ బస్తిలో హిందూ సమ్మేళనం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 5 కరీంనగర్ రూరల్ రిపోర్టర్ విజయ్ మోహన్ రెడ్డి

కరీంనగర్ రామచంద్ర పూర్ కాలనీ బస్తి హిందూ సమ్మేళనం నిర్వహణ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాననియా నగర సంఘచాలకులు శ్రీ హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి గారు మరియు ఆదరణీయ భానుచందర్ గారు కరీంనగర్ విభాగ్ ప్రచారక్ గారు మాట్లాడుతూ హిందువు అంటేనే క్రమశిక్షణ కు అర్థం అని హిందూ ధర్మ పద్ధతులను ప్రతి ఒక్కరు తమ పిల్లలకు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చొప్పరి జయశ్రీ గారు, నగర సహ వ్యవస్థా ప్రముఖ ప్రేమ్ కుమార్ గారు మరియు మండల ఏక్ కార్యవాహ ప్రసాద్ జి గారు మరియు మండల ఏక్ ప్రబారి సత్యనారాయణ మూర్తి గారు పాల్గొన్నారు. నిర్వహణ కార్య వర్గమును ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా శ్రీ గుండా శ్రీనివాస్ గారు. ప్రధాన కార్యదర్శులుగా శ్రీ కట్కూరు వెంకటరమణారెడ్డి. మరియు ఉపాధ్యక్షులుగా శ్రీ బద్దం రవీందర్ రెడ్డి గారిని మరియు రఘుపతి గౌడ్ గారిని మరియు శ్రీమతి హరిణి గారిని మరియు పాత శ్రీనివాస్ గారిని మరియు కొత్త మహేందర్ రెడ్డి గారిని మరియు సమ్మి రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా శ్రీ కొప్పుల రాజేశ్వరరావు గారు మరియు సంయుక్త కార్యదర్శులుగా మల్లికార్జున్ గారు గారు మరియు నీలం జగదీశ్వర్ రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శులుగా సుధాకర్ రెడ్డి గారు రామ గౌడ్ గారు గాజుల కావ్యగారు శ్యామల



గారు భారతి గారు మరియు మోహన్ రెడ్డి గారిని తిరుపతి రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది. మరియు ప్రచార కార్యదర్శిగా విద్యాసాగర్ రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో రామచంద్రపురం కాలనీ మరియు ఏవో సి కాలనీ శ్రీరామ కాలనీ మరియు వెంకటేశ్వర కాలనీ మరియు భవాని కాలనీ, వెంకటాద్రి కాలనీ, వాసుదేవ కాలనీ, రెడ్ హిల్స్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో డ్రైవింగ్ లైసెన్స్ కు కొత్త నిబంధనలు

మేకార్తి దినపత్రిక.:ఏప్రిల్ 05 హైదరాబాద్

హైదరాబాద్ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్ జారీ విధానంలో కీలకమైన మార్పులు చేసింది. ఇప్పడి వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే రెండు దశల విధానం అమలులో ఉండే ది. కానీ, ఇకపై మూడు దశల విధానం ద్వారా మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ పొందేలా గైడ్ లైన్స్‌ను రూపొందించారు. బాధ్య తాయుతమైన డ్రైవర్లను తయారు చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. మూడంచెల విధానం సుప్రింకోర్టు మార్గ దర్శకాలను అనుసరించి ఈ విధానాన్ని రూపొందించారు. ఈ కొత్త విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకోవాలి అంటే మొదట అభ్యర్థులు ప్రభుత్వం నిర్వహించే ఆన్‌లైన్ రోడ్డు భద్రతా అవగాహన కోర్సును పూర్తిచేయాలి. ఈ కోర్సు మొత్తం మూడు గంటల పాటు ఉంటుంది. ఆరు మాడ్యూల్స్‌గా ఉంటుంది. ఇందులో ట్రాఫిక్ నిబం ధనలు, సురక్షిత డ్రైవింగ్ పద్ధ తులు, ప్రమాదాల కారణాలు వంటి అంశాలను స్పష్టంగా వివరించనున్నారు. ఈ పద్దతిలో ప్రత్యేకంగా వీడియోల ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన



ఉద్దేశం. నిజ జీవితంలో జరిగిన రోడ్డు ప్రమాదాల దృశ్యాలను చూపిస్తూ డ్రైవర్లు చేస్తున్న పొరపాట్లను అర్థమయ్యే లా వివరిస్తారు. చేస్తున్న తప్పులతో పాటు, అద్దాల వినియోగాన్ని కూడా తెలి యజేస్తారు. అంతేకాదు, ఓవర్‌టేకింగ్ చేసే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు.... రాత్రి డ్రైవింగ్ విధానం వంటి అంశాలు ఇందులో ఉంటాయి. యూనిక్ నంబ ర్ ఈ కోర్సు పూర్తయ్యాక అభ్యర్థులకు ఓ యూనిక్ సర్టిఫికేట్ నంబర్‌ను ఇస్తారు. ఈ నంబర్ ఉన్నవారికే ఎల్ఎల్ఆర్ కోసం అప్లై చేసుకుంటారు. దీన్నిబట్టి అభ్యర్థులు ఈ ఆన్‌లైన్ కోర్సు పూర్తి చేయకుండా లైసెన్స్ ప్రక్రియలో ముం దుకు వెళ్లడం అసాధ్యమని చెప్పాలి. అయితే, ఈ పరీక్షను ఇంటినుంచే కంప్యూటర్ ద్వారా లేదా గుర్తింపు పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో కూడా పరీక్షను రాయ వచ్చు. దళారీల ప్రభావం తగ్గి వ్యవస్థలో పార దర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నా రు. భారీ ప్రమాదాలు దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 1.7 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న దేశాల్లో భారత్ కూడా ఒకటి. అనుభవం లేని డ్రైవర్లు, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం ఈ ప్రమాదాలకు కారణాలుగా మారుతున్నాయి. ప్రమాదాలను వీలైనంత వరకు తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, మూడంచెల విధానం అమలులోకి రావడంతో ఇక నుంచి లైసెన్స్ పొందడం కొంత మేర కఠినంగా మారినా, ప్రజల భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది. డ్రైవర్లు రోడ్డుపైకి రావడానికి ముందు సరైన అవగాహన కలిగి ఉండటం ముఖ్యమని ఈ కొత్త విధానం తెలియజేస్తోంది.

# విద్యార్థినిలు వేధింపులపై నిర్భయంగా సంప్రదించండి:

# జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**- మహిళలను వేధిస్తున్న పోకిరీలపై మార్చ్ నెలలో 03 కేసులు ,04 పెట్టి కేసులు నమోదు.**

**- విద్యాసంస్థల్లో ఇవ్‌టీజింగ్,పోక్సో,ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాలు.**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 06 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మహిళల,విద్యార్థినుల భద్రతను కాపాడేందుకు జిల్లాలో షీ టీమ్ బృందం నిరంతరం చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని మహిళలకు,విద్యార్థినులకు సూచించారు.మార్చ్ నెలలో షీ టీమ్‌కు అందిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటూ 03 ఫీ×=లు,04 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.మహిళలను,విద్యార్థినులను వేధిస్తున్న వ్యక్తులను గుర్తించి,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.మహిళలు, విద్యార్థినులు ఎక్కడైనా వేధింపులకు గురైనప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు,బస్టాండ్ లు ,విద్యాసంస్థలు,ఉద్యోగ ప్రదేశాల్లో ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, వెంబడించినా వెంటనే షీ టీమ్‌కు నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయలని,ప్రతి ఫిర్యాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం




చేశారు.షీ టీమ్ బృందం జిల్లాలో ఉన్న విద్యాసంస్థలు , ప్రజా ప్రదేశాల్లో ర్యాగింగ్,ఇవ్‌టీజింగ్,పోక్సో, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారని,ముఖ్యంగా విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు.

# చేర్యాలలో ఐస్‌క్రీమ్ కంపెనీ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 06 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ .

సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో ప్రారంభమైన “స్నో డైరీ ఐస్‌క్రీమ్” కంపెనీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి సంస్థను ఘనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, స్థానికంగా ఇటువంటి వ్యాపార సంస్థలు ఏర్పడటం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట

**హాజరైన, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ,నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, తోట ఆగయ్య, నర్సింగరావు.**



మేకార్తిదినపత్రిక ఏప్రిల్ 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామం లో నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి పునర్ ప్రతిష్ట తోపాటు సీతారాములు,వెంకటేశ్వర, ఆంజనేయ,నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలొ ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్ పల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, తోట ఆగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ నరసింహారావు, కృష్ణారెడ్డి,లక్ష్మణరావు,నాగరాజు లక్ష్మణ్ బిఆర్ఎస్ పార్టీ మండల పట్టణ నాయకులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th ...
Dr.B.R.Ambedkar Tela...
Secretariat Hyde...
Ph.No. 040-2345...
Fax No. 040-234...

CHIEF MINISTER'S OFFICE

Lr. No.4054/CMRF-LOC/2026, Dated:06-04-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:02-04-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Esha Mallesham, S/O Komuraiah, H.No.3-96, Balarajupally, MArripalle, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**2,05,000/-** (**Rupees Two Lakh Five Thousand Only**) to undergo ptca to lcx and ptca to om1 with deb.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Esha Mallesham,
S/O Komuraiah,
H.No.3-96, Balarajupally, MArripalle, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 06 వేములవాడ రూరల్

వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి గ్రామానికి చెందిన ఏశ మల్లేశం తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,05,000 రూపాయల విలువ గల గాజా ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.

ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల భారతీయ జనతా పార్టీ శాఖ అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం స్వీట్లు పంపిణి చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,కోల కృష్ణ,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు,చిగురు వెంకన్న,పప్పుల శ్రీకాంత్,దీటి సత్యం, మీస స్వామి,ఒరగంటి సత్యం,కటకం మహేష్,పున్నం అనిల్,రంజాన్ వెంకటేష్,సర్దాని నందం,యాదగిరి బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 5వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 06 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యం లో ఐదో తరగతి విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీల్లో సుమారు 115 మంది విద్యార్థులు హాజరు అయినారు ఇట్టి పోటీల్లో గెలుపొందినవారికి . ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి నగదు బహుమతి, మెడల్స్ అందించారు... ప్రథమ బహుమతి ఎండి రిజ్వాన్ ఎంపీపీ ఎస్ ఆవునూర్ ద్వితీయ బహుమతి నితీష్ కుమార్ ఎంపీపీ ఎస్ బంధనకల్ తృతీయ బహుమతి కె విష్ణువర్ధన్ ఎంపీపీ ఎస్ ముస్తాబాద్, ఇట్టి పోటీల్లో పాల్గొన్న అన్ని పాఠశాలల విద్యార్థులకు ఉపాధ్యాయులకు, అభినందనలు తెలిపారు ఇట్టి ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఇట్టి కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు , పవనశ్రీ స్వామి ,మంజుల జ్యోతి అంజయ్య మల్లేశం శ్యామ్ సుందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.?

# శ్రీ సీతారాముల నూతన విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవ

**- హాజరైన నాఫ్కోబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గజ సింగవరంలో నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి పున: ప్రతిష్ట శ్రీ సీతారాముల నూతన విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్స కార్యక్రమానికి హాజరైన ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, గంబీరావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట స్వామి,బండలింగం పల్లె సర్పంచ్ నర్సగౌడ్, గ్రామ గణరాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కుల నాగరాజు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యునైటెడ్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 06 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామం ప్రభుత్వ పాఠశాలలో యునైటెడ్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక పాఠశాలలో జరిగిన పంపిణీ కార్యక్రమానికి గూడెపు సుదర్శన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ముక్క రుతమ్మ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులు కలలుగన్న ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కావ్య, శేఖర్, అజయ్, మనోహర్, సాగర్, గూడెపు పెంటయ్య, పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి

**- సహాయ పరికరాలు వెంటనే పంపిణి చేయాలి**
**- ఏప్రిల్ 13న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**
**- NPRD రాష్ట్ర ప్రధాన లికార్యదర్శి యం అడివయ్య**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 06 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సిద్దిపేట జిల్లా చేర్యాల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి డి రమేష్ అధ్యక్షతన చేర్యాల పట్టణంలోని మైసమ్మ గుడిఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించింది.ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలి.కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను పూర్తిగా విస్మరించారు.2025-26 బడ్జెట్లో 77 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదు.మహిళా,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 3143 కోట్లు కేటాయించిందని, ఇందులో వికలాంగుల సంక్షేమనికి ఎంత కేటాయించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ పార్టీ 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు. 2023 డిసెంబర్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూలు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుంది.పుట్టిన బిడ్డ నుండి 5 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను గుర్తించి, శాశ్వత అంగవైకల్యంగా మారకుండా నీవరించడానికి ప్రకటించిన బాలభరోసా పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా పథకాన్ని ఏవిదంగా అమలు చేస్తారు. వికలాంగులకు సహాయ పరికరాల కొనుగోలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదు.ప్రభుత్వ కార్యాలయలను వికలాంగులు వినియోగించుకునెందుకు అనుకూలంగా లేని 95 శాతం ప్రభుత్వం కార్యాలయాలను వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. బడ్జెట్లో స్పెషల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది.ఇంటర్మిడియట్ చదువుతున్న వికలాంగులకు రేట్రోఫిట్టెడ్ మోటారైజ్డ్ వాహనాలను అందించాలని బడ్జెట్లో ప్రస్తావించిన ప్రభుత్వం, నిధులు మాత్రం కేటాయించలేదు.2016 ~~హ~~ణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ వంటి చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. చీూ=ణ జిల్లా కార్యదర్శి రమేష్, ఖ+ఖూ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ లు మాట్లాడుతు.. జిల్లాలో వికలాంగులకు పంపిణి చేయాల్సిన సహాయ పరికరాలు పంపిణి చేయడం లేదని వారు అన్నారు. స్వయం ఉపాది రుణాల కోసం దరఖాస్తులు చేసిన వారికి రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.ప్రతి నెల మొదటి వారంలోనే పంపిణి చేయాల్సిన ఉన్న ఎందుకు పంపిణి చేయడం లేదని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని జివో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలోని వికలాంగులకు ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ జారీ చేసి పని కల్పించాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ 13 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో చేర్యాల డివిజన్ పరిధిలోని వికలాంగులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో చేర్యాల డివిజన్ నాయకులు తుమ్మలపల్లి అనిల్, పుప్పాల నాగరాజు,బయ్యారపు ఆంజనేయులు, నాగరాజు, రాజు, పర్వతం మల్లయ్య, నర్సిములు, కర్రె రవి, ఆడెపు శ్రీనివాస్, నారదాసు కిష్టయ్య, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# డంప్ యార్డు రద్దు చేయాలి టూరిజం కేంద్రంగా మార్చ్చ కోరుతూ దీక్ష

**- అఖిలపక్షానికి ఆర్యవైశ్య సంఘం మద్దతు**

మేకార్తి దినపత్రిక

హుజురాబాద్ పట్టణంలో డంప్ యార్డు ప్రతిపాదనకు వ్యతిరేకంగా నిర్వహించిన దీక్షా శిబిరంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గట్టిగా స్పందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ గందె శ్రీనివాస్, సంఘ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్ పాల్గొని మాట్లాడారు.ఓఆర్ఆర్ పక్కన ప్రకృతి సోయగాలతో నిండిన ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డుగా మార్చడం తగదని, దాని బదులుగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. కరీంనగర్--వరంగల్ మధ్యలో ఉన్న ఈ ప్రదేశం సరైన ప్రణాళికతో అభివృద్ధి చేస్తే ప్రముఖ టూరిజం స్పాట్గా మారే అవకాశముందని తెలిపారు.డంప్ యార్డు ఏర్పాటు వల్ల కాలుష్యం, దుర్వాసన, వ్యాధులు పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. అదే టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే పచ్చదనం పెరిగి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే డంపింగ్ యార్డు ప్రతిపాదనను ఉపసంహరించుకొని, ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుకూల నిర్ణయం తీసుకునే వరకు అఖిలపక్ష ఉద్యమానికి తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, బండ శ్రీనివాస్, పోల్సని రామారావు, జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకట్రావు, హన్మత్ రావు, రాజేశ్వర్ రావు తదితరులతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు గర్రెపెల్లి శ్రీనివాస్, నూక శ్రీనివాస్, నార్ల రాజేందర్, పుల్లూరు శ్రీకాంత్,



బల్లుపున్నం శివనాథుని వేణు, శశిధర్, ఎర్రం రాజన్న, శివనాథుని శ్రీనివాస్, ఆకుల రమేష్, నార్ల శ్రీనివాస్, రఘువీర్, చందా చంద్రగుప్త, గంగిశెట్టి ప్రభాకర్, నార్ల నారాయణ, రేణికుంట్ల సురేష్, అకినపల్లి రమేష్, రామ్ కిషన్, మహేందర్ పాల్గొన్నారు.

పాల్గొన్న వారంతా ఏకగ్రీవంగా డంప్ యార్డును ఇక్కడి నుంచి తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మండల స్థాయి టి.10 క్రికెట్ క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోండి

**- చెన్నారావుపేట ఫ్రెండ్స్ యువజన సంఘం.**

మేకార్తి దినపత్రిక

చెన్నారావుపేట మండల పరిధిలోని క్రికెట్ క్రీడాకారులకు, క్రీడాభిమానులకు నేటి సమాజంలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో క్రీడాకారుల మధ్య ఐక్యత మరియు స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించడం కోసం ఇట్టి మండల స్థాయి, టి.10 క్రికెట్ టోర్నమెంట్ చెన్నారావుపేట కాలనీకి చెందిన కీర్తిశేషులు బర్ల దేవదాసు స్మారకార్థంగా వారి యొక్క కుమారుడు బర్ల శ్రీకాంత్ గ్రామ పెద్ద ఆర్థిక సౌజన్యంతో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇట్టి క్రీడలను తేదీ 10-04-2026



నుండి ప్రారంభించడం జరుగుతోందని బర్ల శ్రీకాంత్ సూచించారు..ఇట్టి క్రీడల్లో గెలుపొందిన వారికీ ప్రధమ బహుమతిగా 10,016/ ద్వితీయ బహుమతిగా 5,016 అందించడం జరుగుతుందని ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు సాధు నర్సింగరావు మాజీ అధ్యక్షులు జంగిలి కిరణ్ మాధసి ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్ బర్ల కార్తీక్,సతీష్,ఈశ్వర్, ప్రవీణ్ సాత్విక్,బింటు,బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.ముఖ్య గమనిక ఆసక్తి గల క్రీడాకారులు నేటి నుండి పదో తారీకు ఉదయం వరకు క్రింద నెంబర్ల వారికి ఫోన్ ద్వారా మీ యొక్క టీం ను ఎంట్రీ చేయించగలరు. 1.సింగిరెడ్డి అనిల్ -8186065663 2.బర్ల కార్తీక్ - 6281678563 3.సాధు సాత్విక్ - 9392113946 4.నర్మెట ఈశ్వర్ - 9866114226.

# మధిర రోడ్డులోగల ఆర్టీసీ బస్టాండ్ తీయవద్దు అంటున్న ప్రయాణికులు.

**- ఎన్నో సంవత్సరాలుగా ప్రయాణికులకు నీడనిస్తున్న బస్ స్టాండ్.**

మేకార్తి దినపత్రిక

పట్టణ పరిధిలోగల అంబేద్కర్ బొమ్మ వద్ద మదర రోడ్లో గల ప్రయాణికులకు నీడనిస్తూ ఉంటున్న శ్రీ రాజ్యలక్ష్మి మెగా సూపర్ మార్కెట్ వారు నిర్మించిన బస్ షెల్టర్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రయాణికులకు మేడమిస్తుంది దీని తీయటం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందికరంగా ఉంటుందంటున్న ప్రయాణికులు. గత కొన్ని సంవత్సరాల నుంచి మధిర రోడ్లో శ్రీ రాజ్యలక్ష్మి మెగా సూపర్ మార్కెట్ వారు నిర్మించిన బస్ షెల్టర్ ఎంతోమందికి ప్రయాణ సౌకర్యార్థం ఉపయోగపడుతుంది వర్షం వచ్చినా దీని కింద తలదాచుకొని బస్సులో ఎక్కి ప్రయాణం చేస్తూ ప్రయాణం సాగిపోతున్న తరుణంలో ఈ బస్సు షెల్టర్ తీసివేయాలి అని అపోహలు ఉండటంతో స్థానిక ప్రయాణికులు ఈ బస్సు షెల్టర్ చాలా సంవత్సరాల నుంచి మాకు నీడనిస్తూ ఉన్నది. ఇప్పుడు ఈ బస్సులు తీసివేయడం వల్ల నిలువ నీడ లేకుండా పోతుంది. అదేవిధంగా ప్రతి వేసవికాలం మంచినీళ్లు సౌకర్యం కూడా ఈ బస్సు షెల్టర్ లో కల్పించడం దాహార్తులకు దాహం తీర్చుతుంది. కావున ఈ బస్సు షెల్టర్ తీసివేయొద్దని ప్రయాణికులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా అర్ధరాత్రి అపరాత్రి అని కాకుండా



ఇక్కడికి వచ్చి బస్సులు ఎక్కటం కానీ దిగటం కానీ చేస్తున్న ప్రయాణికులకు ఈ బస్సు షెల్టర్ చాలా ఉపయోగపడుతుంది ఇది తీసివేయటం వల్ల ఇక్కడి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ

**– నివాళులు అర్పించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



మేకార్తి దినపత్రిక

భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి బాబు జగ్జీవన్ రావు సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ పలువురు నేతలు మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధి దిశగా ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం కోసం ఆయన చూపిన దృక్పథం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన ఆలోచనలు, విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామీణాభివృద్ధి, కార్మిక సంక్షేమం, వ్యవసాయ రంగానికి ఆయన అందించిన సేవలు దేశ నిర్మాణంలో కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి ప్రజాప్రతినిధి అనుసరించాల్సిన మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

**– బాసర సరస్వతి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి మనవడికి అక్షరాభ్యాసం!**



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ ప్రతినిధి

నిర్మల్ జిల్లా:ఏప్రిల్ 06 దక్షిణ భారతదేశంలోనే ఉన్న ఏకైక సరస్వతి అమ్మ వారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రూ”225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ప్రస్తుతం 20,వేల చదరపు అడు గుల విస్తీర్ణంలో ఉన్న బా సర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగు ల మేర విస్తరించనున్నా రు. కొత్త ఆలయ శిఖరాలు మండపాలు మాఢ వీధులు ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పార తో మట్టి తవ్వి సీఎం చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి కావాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ఆయన కుటుంబంతో కలిసి బాసర లోని శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం దంప తులు తమ మనవడు రియాన్ష్‌కు అక్షరాభ్యాసం చేయించారు. తరువాత బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయ విస్తరణ పనులను చేసేందుకు అధికారులు మాస్టర్‌ప్లాన్ రూపొందిం చారు. ఈ ప్లాన్‌లో ఆలయ పునరాభివృద్ధి నమూనా లోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారమే విడుదల చేసింది.

# దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ..



మేకార్తి దినపత్రిక

నర్సంపేట పట్టణంలోనీ పాత ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా దళిత ప్రజా సంఘాలు ఎంఎస్పి ఉద్యమ పార్టీ, ఆర్పిఐ, డిబిడిపిఎస్ మాలహానాడు (జేఏసీ) ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. దళిత ప్రజా సంఘాల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం టి పిసిసి సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల హక్కుల కోసం,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడారనీ,వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. బాబూజీ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు. వారు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ముఖ్యంగా వారు దళిత బహుజనుల అభ్యున్నతికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గాదె వెంకటేశ్వర్లు,కల్లపెల్లి ప్రణయ్ దీప్,జున్ను సాంబయ్య,అందే రవి,ఎస్కే జావిద్, సోల్తి సాయికుమార్ గౌడ్,22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్,పెద్దపల్లి శ్రీనివాస్, కందకట్ల వీరేశం,కందిక యాకయ్య,పంబి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫాం వెనుక యుద్ధం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ ప్రతినిధి

ప్రజలు చూస్తారు “పోలీస్”ని...కానీ ఎవ్వరూ చూడరు వారిలో “మనిషి”ని...
అతని జీవితం నిజాలు నిద్ర అతనికి హక్కు కాదు...అవసరం కూడా కాదు
ఎప్పుడైనా కాల్... వెంటనే కర్తవ్యానికి పరుగెత్తాలి కుటుంబం అతని బలం...
కానీ దూరమైన సుఖం పండుగలు, పుట్టినరోజులు అతనికి కేవలం తేదీలు మాత్రమే మనసులో బాధ ముఖంలో కఠినత్వం కన్నీళ్లు ఉంటాయి కానీ బయటపడవు ఇంటి నుంచి బయలుదేరినప్పుడు తిరిగి వస్తానో లేదో తెలియదు ప్రశంసలు లేవు విమర్శలు మాత్రం వెంటనే ఒత్తిళ్లు అతని నిశ్శబ్ద శత్రువులు శరీరం అలసిపోతుంది... కానీ విధి ఆగదు బాధ్యత ముందు ఆరోగ్యం కూడా చిన్నదే జనం మధ్యలో ఒంటరి జీవితం చుట్టూ ప్రపంచం ఉన్నా తన బాధ వినేవారు లేరు ప్రతి అడుగు ఒక యుద్ధం పోలీస్ అనేది ఒక ఉద్యోగం కాదు
అది ఒక త్యాగం ఒక బాధ్యత ఒక నిరంతర యుద్ధం! అతను మీ కోసం నిలబడుతున్నాడు మీరు అతని కోసం కనీసం గౌరవం చూపించండి గౌరవం ఇవ్వండి అర్థం చేసుకోండి తోడుగా నిలవండి

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**– మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల నాయకులకు కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ రోజు మనం గర్వంగా జరుపుకుంటున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎంతో విశిష్టమైన రోజు. దేశ సేవ, జాతీయత, అభివృద్ధి అనే మహత్తర లక్ష్యాలతో స్థాపించబడిన ఈ పార్టీ, కోట్లాది భారతీయుల ఆశయాలకు ప్రతీకగా నిలిచింది. బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు... ఇది ఒక ఆలోచన, ఒక సిద్ధాంతం, దేశాభివృద్ధికి అంకితమైన ఒక ఉద్యమం. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి ‘అంత్యోదయ’ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తూ, సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మనందరం కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రామస్థాయిలో నుంచి దేశ స్థాయికి వరకు సేవా భావంతో పనిచేయాలి. ప్రతి కార్యకర్త పార్టీ బలం, ప్రతి ఓటు దేశ భవిష్యత్తు. దేశ అభివృద్ధి కోసం, సమాజ సేవ కోసం, బీజేపీ విజయానికి మన వంతు కృషి చేద్దాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్



మండల పదాధికారులు విగ్నేష్ గౌడ్ నరసింహులు ఎల్లెందర్ సర్పంచ్ లు పొన్నాల మహేష్ బండ దేవయ్య సుకన్య నాయకులు పత్తి స్వామి గంట అశోక్ డాక్టర్ సత్యనారాయణ కృష్ణ కాంత్ యాదవ్ రవీందర్ నాయక్ దేవేందర్ యాదవ్ దేవరాజు మల్లేష్ గౌడ్ శంకర్ శ్రీనివాస్ నరేష్ శ్రీనివాస్ అనిల్ రాజేష్ నవీన్ తిరుపతి దేవేందర్ నాయక్ ఎల్లం నాయకులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతులు



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ ప్రతినిధి

పిప్పిరి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బోథ్ నియోజకవర్గానికి ?200 కోట్ల యంగ్ ఇండియా స్కూల్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఊజ), పిప్రి, తేజాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరులి చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు సమస్యలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బోథ్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు దగ్గర చేయాలని బుగ్గారం, సుంకిడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు 22 కొత్త చెరువుల నిర్మాణం, 18 చెరువులకు మరమ్మతులతో పాటు 23 చెక్ డ్యాం ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మరియు దహేగాం ప్రాజెక్ట్ నిర్వాసితులైన 200 కుటుంబాలకు పునరావాసం కింద ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బోథ్ సెంట్రల్ లైటింగ్,రింగ్ రోడ్డు కోసం -- 43 కోట్లు కేటాయించాలని, ఇచ్చోడ -- సిరికొండ డబుల్ రోడ్డు, సిరిచేల్మ - పులగం పంద్రి భరంపూర్ -- మోర్కండి, జందాపూర్ - కరంజి రోడ్డు నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసి కొత్త రోడ్లకు నిధులు కేటాయించాలని కోరారు నేరడిగొండ, ఇచ్చోడ, బోథ్, తలమడుగు, సోనాల, భీంపూర్, సిరికొండ మండలాల్లో ఇంటిగ్రేటెడ్ ఆఫీసులు నిర్మించాలని కోరారు. బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు బోథ్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు వ్యవసాయ రంగానికి సంబంధించి తలమడుగు మండలంలోని సుంకిడి లో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని, దీంతో తలమడుగు, తాంసి, బీంపూర్ మండలాల రైతులకు ప్రయోజనం జరుగుతుందని కోరారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు ?10,000 వెంటనే ఇవ్వాలని కోరారు జొన్న, మొక్కజొన్న పంటలను పరిమితులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చోడ ౖాఎజను 30 పడకల జఎజగా అప్‌గ్రేడ్ చేయాలని నియోజక వర్గానికి అదనంగా 2000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు గిరివికాసం పథకంలో నిధులు పెంచాలని కోరారు గ్రామాల అభివృద్ధి కోసం 20కోట్లు, రైతుల పొలాల కోసం వెళ్ళే రోడ్ల నిర్మాణానికి ?20 కోట్లు మొత్తం 40 కోట్లు ఎాణఖీ నిధులు మంజూరు చేయాలని కోరారు కుంటాల, గాయత్రి, పొచ్చెర, కనకాయి జలపాతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. సిరిచెల్మ మల్లికార్జున స్వామి దేవాలయం, భరంపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఇచ్చోడలో షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అటవీ అనుమతుల కారణంగా నిలిచిపోయిన రోడ్లకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని కూడా కోరారు. మధుర (లబానా/బంజారా) వర్గాన్ని ఎా జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే కోరారు. ఈ అన్ని అంశాలను ముఖ్యమంత్రి కి వినతిపత్రం రూపంలో సమర్పించినట్లు తెలిపారు.

# ముత్తునూర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా అనుమాల తిరుపతి



మేకార్తి దినపత్రిక

రాష్ట్ర భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మాజీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో భారస నూతన కమిటి ని మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ అధ్యక్షతన గ్రామ శాఖ అధ్యక్షుడు గా అనుమాల తిరుపతి , లను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ చందర్ గౌడ్ పత్తిపాక వెంకటేష్ వర్మ జూపాక కుమార్ లు మాట్లాడుతూ. రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోందని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ,కేవలం వారి అభివృద్ధి కోసమే అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రాబోయే కాలం లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన ప్రతిఫలం అందిస్తారని,2029 ఎన్నికల్లో తిరిగి రాష్ట్రం ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటారని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉండలనికాంగ్రెస్ ఫైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్, మూగల సత్యం, రంగు తిరుపతి, కుశనపెల్లి రాజేష్, సంగ శ్రీధర్, గవ్వల తిరుపతి, పొట్లం చెర్ల పోచయ్య, ఎండి అబ్బాస్, గుమ్ముల లచ్చయ్య, సంఘ శంకరయ్య, పొట్లం చెర్ల తిరుపతి, సంఘ తిరుపతి, కుశ నపల్లి లక్ష్మణ్, కుశ నపల్లి రాజయ్య, సున్నం సత్తయ్య, సంఘ తిప్పేష్, తదితరులు పాల్గొన్నారు

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



మేకార్తి దినపత్రిక

పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం గ్రామం లోని క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం ఘనంగా అన్నదాన కార్యక్రమం చేస్తున్నారు అంతేకాకుండా తిరువూరు లోని వృద్ధులు అనాథలకు కూడా అన్నదానం అందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో స్థానిక సువార్తికులు ప్రభాకర్ రెడ్డి గారు మరియు స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు

# హామీలు అమలు చేయడం అభినందనీయం ఎమ్మెల్యే జిఎంఆర్

మేకార్తి దినపత్రిక



మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని గెలిచిన వెంటనే అమలు చేయడం అభినందనీయమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డ్ కౌన్సిలర్ సుల్తాన్పురం ఈశ్వరమ్మ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటు చేసిన రెండు రూపాయలకే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి అధికారం అందించారని.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అతి త్వరలో మున్సిపల్ పరిధిలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమైనట్లు తెలిపారు. ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లెల యాదగిరి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మడే పూర్ణిమ

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

మేకార్తి దినపత్రిక



ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఐలాపూర్ గ్రామం కు చెందిన మల్లెల యాదగిరి పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ నిజామాబాద్ అనారోగ్యం కారణంగా ఆదివారం మరణించారు.ఆయన పార్థివ దేహాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ సందర్శించి ఈ ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి చెందానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కన్నీటి పర్యంతం అయినారు యాదగిరి సేవలు మరవలేవని పేద ప్రజల చదువు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించారని వారి సేవలు ఎనలేనివని కొనియాడారు వీరితోపాటు కుడుముల చొక్కయ్య కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మరియు ఆలూరి మమత మొదలగువారు పరమర్శించినారు.

## తాళ్లూరి లక్ష్మయ్య, ఈదునూరి లింగయ్య మృతదేహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన. మాజీ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, అడ్వకేట్ బొడ్డుపల్లి అజయ్...

మేకార్తి దినపత్రిక
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు తాళ్లూరి లక్ష్మయ్య, ఈదునూరి లింగయ్య లు వారు అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాలకు నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న,నెక్కొండ మాజీ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము,అడ్వకేట్ బొడ్డుపల్లి అజయ్,రావుల భాస్కర్ రెడ్డి, తాళ్లూరి మోహన్ రావు, నంగునూరి భాస్కరరావు,తాళ్లూరి నరసింహస్వామి,ఈదునూరి యాకయ్య,నంగునూరి శివయ్య, కృష్ణ, కందిక వెంకన్న, కందిక రాజు, కొమ్ము రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి 253 దరఖాస్తులు

**- స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ -06 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు

# అమ్రాబాద్ ఎమ్ ఎమ్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- పార్టీ బలోపేతానికి అండగా ఉంటామని హామీ**

మేకార్తి దినపత్రిక
అమ్రాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు అమ్రాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మన్ననూర్ గ్రామానికి చెందిన శ్రీ అబ్దుల్ రహీమ్ ను నియమించినట్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండలం లోని ముఖ్య కార్యకర్తలతో నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు అబ్దుల్ రహీం గారు చర్చ గోష్టి మరియు సీనియర్ల సూచనలు స్వీకరించారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీని



మండలంలో బలోపేతం చేయడానికి ప్రణాళికను రూపొందించడానికి పెద్దల సలహాలను సహచరుల ఆలోచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచుమించు మండల సీనియర్ కార్యకర్తలు హాజరయ్యారు. పంబలి బుచ్చయ్య, సంపు వెంకటరమణ గతంలో మండల అధ్యక్షులుగా ఉన్న హరి నారాయణ గౌడ్, అచ్చంపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటయ్య, గారు ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యులు తిరుపతయ్య గౌడ్, బాల్ లింగం, వెంకటేశ్వర్లు, సంతోష్ ఎన్ ఎస్ యు సభ్యులు, ఆనంద్ మరియు జూలూరు సత్యనారాయణ, ఉప సర్పంచ్ రాజారామ్ పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణగారి సహకారంతో అమరాబాద్ మండలాన్ని అన్ని విధాలుగా బాగుపరుస్తానని రహీం తెలిపారు ముఖ్యంగా పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి

మేకార్తి దినపత్రిక
అందోల్ నియోజకవర్గం అల్లదుర్గ్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో బేగారి సుధాకర్ గారి ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు,వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారి నేతృత్వం లోని ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది గౌరవనీయులు దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో "ఇందిరమ్మ ఇళ్లు" పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. గతంలో ఇందిరా గాంధీ గారు పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ?5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని శేషారెడ్డి గారు కొనిఅడారు సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు,మాజి సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయిలు,రగురం రెడ్డి, సంజీవ రెడ్డి, షరీఫ్,రాములు ,శ్రీను, ప్రవీణ్ గౌడ్, ప్రకాష్,నాయకులూ కార్యకర్తలు



పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం: హుగ్గేల్లీ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి

మేకార్తి దినపత్రిక
భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.?ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి గారు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సర్పంచ్ ప్రసంగంలోని బాబు జగ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికి చెందిన



నాయకుడు కాదని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన గొప్ప ఆదర్శ నేత అని కొనియాడారు.?కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా మరియు ఉప ప్రధానిగా ఆయన చేపట్టిన బాధ్యతలు, తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ దేశాభివృద్ధికి తోడ్పడుతున్నాయని గుర్తు చేశారు.?స్వాతంత్ర్య సమరయోధుడిగా: దేశ స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొని, దేశ విముక్తి కోసం ఆయన పడిన శ్రమను ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.??ఈ వేడుకలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు. అందరూ కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించి, ఆయన నినాదాలను స్మరించుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల దిక్సూచి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళి**

మేకార్తి దినపత్రిక
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన సేవలు స్మరించుకుంటూ దేశంలో వ్యవసాయ రంగం హరిత విప్లవానికి నాంది పలికారని కార్మిక శాఖ మంత్రిగా నూతన కార్మిక చట్టాలను సవరించే దిశగా కార్మికులకు 8 పని గంటల చట్టం తీసుకువచ్చారని గుర్తు చేశారు.ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్,కౌన్సిలర్లు జమ్ములమ్మ,భాగ్యలక్ష్మి శివ,శివ సాయి,తాటికొండ కృష్ణ,పర్వీన షకీల్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, డైరెక్టర్ రామన్ గౌడ్,వెంకటేష్



బురమోని రాములు యాదవ్,వినయ్, నరసింహ గౌడ్,భాను ప్రకాశ్ రెడ్డి రంగం నరసింహ,సిద్ధి అశోక్ రాజు ఉత్తమ్,భగవంతు,తిరుపతయ్య, కిరన్,సాయి, మాలిక్, గడ్డమీది రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**- డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక
ఆదివారం హన్మకొండ జిల్లాలో జరిగిన పలు వివాహ మరియు శుభకార్యాలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మరియు వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఆత్మకూరుకు చెందిన ఉప్పుల రాజేష్ కుమార్ కుమార్తె 'సారీ ఫంక్షన్' మరియు కుమారుని 'దోతి ఫంక్షన్' వేడుకలకు



ఆత్మకూరులోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.నడికూడ మండలం, కంటాత్మకూర్ నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామానికి చెందిన మేకల మొగిలి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకకు వారి స్వగృహంలో హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com